ప్రజాశక్తి

శనివారం 27 జులై 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

జిల్లా సమస్యల

ప్రస్తావన శూన్యం

- ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన మంత్రులు
- ముగిసిన అసెంబ్లీ సమావేశాలు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

శాసనసభ సమావేశాలు ముగిశాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సమావేశాల్లో జిల్లా సమస్యల ప్రస్తావన కనిపించలేదు. అవకాశం రాలేదు. అయితే ఇద్దరు మంత్రులూ మాట్లాడారు. విద్యుత్‌పై వచ్చిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ విద్యుత్ అస్తవ్యస్త విధానం వల్ల తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెరగడమే కాకుండా పేదలపైనే ఎక్కువ భారాలు పడ్డాయని వివరించారు. తమ ప్రభుత్వం ముందు చూపుతో వినియోగదారుల అవసరాల మేరకు ఉత్పత్తిపై దృష్టి సారించినట్లు వెల్లడించారు. మంత్రి డోలా వీరాంజనేయస్వామి వైసిపి రద్దు చేసిన దళిత సంక్షేమ పథకాలు తిరిగి పునరుద్ధరిస్తామని వెల్లడించారు. శాసనసభలో సభ్యులు గిడ్డి సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. దళితుల సంక్షేమం కోసం గతంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేసి పేదల కడుపు కొట్టారని దుయ్యబట్టారు. పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పలు అంశాలపై చర్చల్లో పాల్గొన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై ధ్వజమెత్తారు. ఇసుకపై ఘాటుగా మాట్లాడారు. నల్లచట్టం రద్దయిందన్నారు. ఇసుక అక్రమాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. వైసిపి హయాంలోని నాడు-నేడు పనులపైనా విచారణ చేపట్టాలని డిమాండు చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేయడం జరిగిందన్నారు. ఇక ఇవన్నీ రాష్ట్రస్థాయి అంశాలుగానే ఉన్నాయి. అయితే జిల్లా సమస్యలు ప్రస్తావన రాలేదు. వెలుగొండ, గుండ్లకమ్మ ప్రాజెక్టులతో పాటు ఆర్థిక అవసరాలతో ముడిపడిన సమస్యలను సభ్యులు ప్రస్తావించలేకపోయారు.

సాగునీటిపై రైతుల్లో ఆశలు..!

- శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు
- రెండేళ్లుగా రిజర్వాయర్లలో నీళ్లు లేక పంటకు విరామం



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎగువన భారీవర్షాలు, వరదలతో కృష్ణా నదికి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. తుంగభద్ర నిండింది. ఇప్పుడు శ్రీశైలం జలాశయానికి లక్షా పాతిక వేల క్యూసెక్కుల నీరు ఎగువ నుంచి వస్తోంది. ప్రస్తుతం జలాశయం సగానికిపైగా నీళ్లున్నాయి. ఇదే వరద నీరు వారం రోజులు వచ్చినా శ్రీశైలం నిండుతుంది. దీంతో దిగువకు నీటిని విడుదల చేస్తారు. అప్పుడు నాగార్జున సాగర్ రిజర్వాయర్‌కు నీళ్లు రానున్నాయి. ప్రస్తుతం తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేశారు. వరదనీరు బాగా పెరిగితే పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. సాగర్ రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులు. అయితే కనీసం 540 అడుగులు నీరు చేరినా కాలువలకు నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం స్వల్పంగా నీరు వస్తోంది. మరో వైపు ప్రకాశం బ్యారేజీ నిండింది. ఇటీవల వరద బాగా రావడంతో గేట్లను ఎత్తేశారు. ఇక్కడ నీరు ఉన్నందున డెల్టా ఆయకట్టుకు నీరు రానుంది. ఇక సాగర్ రిజర్వాయర్‌పైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. శ్రీశైలం నిండితే దిగువకు నీరు వస్తుందని ఆశగా ఉన్నారు. సాగర్ ఆయకట్టులో సాగుకు సానుకూలత కనిపిస్తుంది. ఈ ఏడాది సాగుపై రైతులు బాగా ఆశగా ఉన్నారు. ఎందుకంటే రెండేళ్లుగా శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లలో నీళ్లు లేక పంట విరామం ప్రకటించారు. ఆరు తడి పంటలకు కూడా నీళ్లు లేవు. తాగడానికే ఇచ్చారు. సాగర్ ఆయకట్టులో జిల్లా పరిధిలో ఐదు నియోజకవర్గాలలో 2,54,392 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇందులో 1,04,469 ఎకరాలు మాగాణి ఉండగా 1,49,923 ఎకరాల్లో ఆరుతడి పంటల విస్తీర్ణం ఉంది. అయితే నీళ్లు లేనందున మాగాణి అసలు సాగు కాకపోగా ఆరుతడి పంటలకూ నీళ్లు లేవు. మెట్టపైర్లు సాగు చేశారు. గత రబీలో కరువు వల్ల పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. రెండేళ్లుగా నీళ్లు లేక మాగాణి సాగు జరగలేదు. జిల్లాలో త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాలు మొదలు దిగువన చీమకుర్తి వరకూ మాగాణి సాగుకు నీరు అందాల్సి ఉంది. 14 మండలాల పరిధిలో సాగర్ నీళ్లు పంటలకు ప్రాణం పోస్తున్నాయి. అయితే ఎగువన వర్షాలు లేకపోవడంతో జలాశయాలు ఎండిపోవడంతో రైతులకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు సాగుచేసే అవకాశం లేకుండా పోయింది. జిల్లాలో సాగర్ ఆయకట్టు బీడుగా మారింది. ఇక ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సాగు చూస్తే 4.50 లక్షల ఎకరాలుంది. అద్దంకి బ్రాంచి పరిధిలోనూ ఆయకట్టు భారీగానే ఉంది. కుడి కాలువ నుంచే అద్దంకి బ్రాంచి కాలువ చీలుతుంది. అద్దంకి, పర్చూరు నియోజకవర్గాలకు సాగర్ జలాలు అందుతాయి. చివరి భూములకు నీరందక రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రెండేళ్ల తర్వాత మళ్లీ సాగునీటిపై ఆశలు చిగురిస్తున్నాయి. ఇన్‌ఫ్లో కొనసాగితే సాగునీటికి అవకాశం ఉంటుందని రైతులు భావిస్తున్నారు.

స్వేచ్ఛను హరించే కొత్త నేర చట్టాలు

- నూతన నేర చట్టాలను ఉపసంహరించుకోవాలి
- హైకోర్టు న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేర చట్టాలు ప్రజల స్వేచ్ఛని హరిస్తాయని, ప్రజా సమస్యలపై, ప్రశ్నించే గొంతుకలపై అవి ఉక్కు పాదాలని హైకోర్టు సీనియర్ న్యాయవాది, ఏపి బార్ కౌన్సిల్ మెంబర్ సుంకర రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన నేర చట్టాలను ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. సదస్సుకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దేశంలో వలస పాలకులు తీసుకొచ్చిన చట్టాలు కొనసాగకూడదని, వాటి స్థానంలో కొత్త చట్టాలు కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. కొత్త నేర చట్టాలలో గొప్పగా మార్పులు చేసిన దాఖలాలు లేవన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రజా స్వేచ్ఛకు అనుగుణంగా చట్టాలలో అనేక మార్పులు చేశారన్నారు. గతంలో వరకట్నం వేధింపులు, వరకట్నం ఆత్మహత్యలు నేరాలుగా ఉండేవి కాదన్నారు. వాటి స్థానంలో కొత్త చట్టాలు నేరాలుగా పరిగణలోకి తెచ్చారన్నారు. పాత చట్టాలనే పేర్లు మార్చారని, నేడు తీసుకొచ్చిన నూతన నేర చట్టాలలో కేవలం 10 శాతం చట్టాలను మాత్రమే మార్పులు చేశారన్నారు. చట్టాలు మార్చినప్పుడు అవి ప్రజలకు మరింత స్వేచ్ఛ, భయాన్ని తొలగించేలా ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టాలలో అటువంటి ఆనవాళ్లు కనిపించడం లేదన్నారు. ప్రశ్నించే వారిని నోరెత్తకుండా కఠినశిక్షలు వేశారన్నారు. బ్రిటిష్ వారి ఇండియన్ పీనల్ కోడ్ ఐపిసి -1860, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ -1872, క్రిమినల్ ప్రొసీజర్ కోర్ట్ సిఆర్‌పిసి- 1898 లను రద్దుచేసి వాటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత బిల్లు-2023, భారతీయ సాక్ష్యాల చట్టం - 2023, భారతీయ నాగరిక్ సురక్ష సహిత - 2023 చట్టాలను తీసుకువచ్చారన్నారు. దేశంలోని నేర చట్టాలను సంస్కరణ పేరుతో కేంద్ర గృహ మంత్రిత్వ శాఖ 2020 మే 4న నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీకి చెందిన మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రణబీర్ సింగ్ నేతత్వంలో ఢిల్లీ నేషనల్ లా యూనివర్సిటీ రిజిస్టర్ జీస్ బాజ్‌పాయ, ఎన్‌ఎల్‌యు జబల్పూర్ మొదటి వైస్ ఛాన్సర్ బాల్రాజ్ చౌహాన్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది మహేష్, న్యూఢిల్లీ జిల్లా స్పెషల్ కోర్టు న్యాయమూర్తి బిపి తరేజు డోర్మర్‌లను నియమించారన్నారు. ప్రజలు, మేధావుల నుండి అభిప్రాయాలను సేకరిస్తున్నామనే పేరుతో న్యాయవాదుల నుండి ఎటువంటి అభిప్రాయ సేకరణ ▶ 3లో

ఇసుక ఛార్జీలు వసూలు చేయట్లేదు..

- ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం



ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇసుక స్టాక్‌పాయింట్ల నిర్వహణ ఖర్చులు తప్ప ప్రజల నుంచి ప్రత్యేకంగా ఇసుక ఛార్జీలు ఏమీ వసూలు చేయడం లేదన్న విషయాన్ని విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతి పచివాలయం నుంచి గనులు, భూగర్భ వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాలలోని ఇసుక లభ్యత-నిల్వలు, రవాణా ఛార్జీలు, ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ప్రకాశం భవనం నుంచి ▶ 2లో



మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

అక్రమ పట్టాలు రద్దు చేసి

అర్హులైన పేదలకు ఇవ్వాలి: వ్యకాస

▶ 4లో

ఇసుక ఛార్జీలు వసూలు చేయట్లేదు..

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ తమీమ్అన్సారియా పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని పరిస్థితిపై సంబంధిత అధికారులతో ఆమె చర్చించారు. ప్రస్తుతం జిల్లాలో 26 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఇసుక విధానంలో భాగంగా స్టాక్‌పాయింట్ల నిర్వహణకు తప్ప ఇసుక కోసం ప్రత్యేకంగా ఎలాంటి రుసుము వసూలు చేయడం లేదన్న విషయంపైఅవగాహన కల్పించాలన్నారు. స్టాక్ పాయింట్ నుంచి ఒకే ప్రదేశానికి సరఫరాలో రవాణా ఛార్జీలపరంగా వ్యత్యాసం లేకుండా త్వరలోనే ట్రాన్స్‌పోర్టర్లతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ మురళీమోహన్, ఉప రవాణా కమిషనర్ సుశీల, ఆర్‌డిఒ సుబ్బారెడ్డి, గనులశాఖరాయల్టీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ఎంవి యాక్టు ప్రకారం నంబరు ప్లేట్లు ఉండాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎంవి యాక్టు ప్రకారం ప్లేట్లపై నంబర్లు ఉండాలని, ఇష్టారీతిన నంబర్ ప్లేట్లు వినియోగిస్తే జరిమానా తప్పదని మార్కాపురం డిఎస్‌పి బాల సుందరరావు హెచ్చరించారు. యర్రగొండపాలెంలో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ చట్టవిరుద్ధంగా ఇష్టమొచ్చినట్లుగా నంబర్లను రాసుకుంటే జరిమానాలతో పాటు వాహనాలను సీజ్ చేస్తామన్నారు. నిబంధనల మేరకు వాహనాల నంబర్ ప్లేట్లు ఉండాలన్నారు. ఇటీవల కాలంలో చాలా మంది తమ నంబర్ ప్లేట్లపై ఇష్టం వచ్చినట్లుగా నెంబర్లు వేయడం, ఫలానా తాలూకు అని రాయించు కోవడం అలవాటైందన్నారు. అలా చేస్తే చర్యలు తప్పవన్నారు. కొంద మంది వాహనదారులు నెంబర్ ప్లేటును ప్రయివేట్‌గా బిగించు కుంటు న్నారన్నారు. వారికి నచ్చిన విధంగా రాసుకుంటున్నారని తెలిపారు. క్షుణ్ణంగా పరిశీలిస్తే గానీ నంబర్‌గా కనిపించదని తెలిపారు. తమ హోదాలు, పేర్లు, లక్కీ నెంబర్లు, సింబల్స్ ఇష్టానుసారం రాసు కుంటున్నారని, ఇలా చేస్తే చర్యలు తప్పవన్నారు. మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం నెంబర్ ప్లేట్ ఎంత సైజులో ఉండాలి, వాటిపైన నంబర్లు ఎలా రాయాలి, లెటర్స్ మధ్య ఎంత గ్యాప్ ఉండాలి అనేది స్పష్టంగా ఉంటుందన్నారు. అలాంటి నెంబర్ ప్లేట్‌కు బదులు మీ ఇష్టానుసారంగా నచ్చినట్టుగా రాసుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.

సెక్రటరీపై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి -ముద్దిపాడు : గతంలో మద్దిపాడు మండలం దొడ్డవరం గ్రామ సెక్రటరీగా పనిచేసిన జానీ బాషాను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జానీ బాషా 1-6-2021 నుంచి 18-6-2023 వరకూ దొడ్డవరం సెక్రటరీగా విధులు నిర్వహిం చారు. ఆసయంలో నీటి పన్నులు వసూళ్లలో రూ.25,02,350 మేర అవకత వకలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. దీంతో జానీబాషాను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జానీ బాషా ప్రస్తుతం కొరిశపాడు మండలం దైవాలరావూరు సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నాడు.

గ్రానైట్ క్వారీలో విచారణ

ప్రజాశక్తి-చీమకుర్తి : ఆర్ఎల్ పంచాయతీ పరిధిలోని పల్లవ గ్రానైట్ కంపెనీలో అనుమతులు లేకుండా క్వారీయింగ్ చేస్తున్నారని ఈనెల 22న జాయింట్ కలెక్టర్‌కు పలువురు ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా ఆర్‌ఐ శుక్రవారం విచారణకువచ్చారు. ఇతర శాఖల ఉన్నతాధికారులు రాకుండా ఆర్‌ఐ ఒక్కరే రావడమేటని ఫిర్యాదు దారులు నిలదీశారు. దీంతో ఆయన మరో మరోసారి విచారణకు వస్తామని అక్కడి నుంచి వెళ్లి పోయారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO : 429/2019

దూదేకుల భానుబీ .. వాది

వర్సస్

దూదేకుల హూస్సేన్ సాహెబ్ వగైరాలు..ప్రతివాదులు

To

5వ ప్రతివాది చిరునామా

గోపిశెట్టి నారాయణ తండ్రి పెద్ద గురువయ్య, రియల్ ఎస్టేట్ వ్యాపారం, కొంగలవీడు రోడ్డు, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

పై నెంబర్ దావాలోని వాది మీ వగైరాలపై దావా ప్లయింటు పరిహారం కోరుతూ దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకుటకు వాయిదా 06-09-2024వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10.30 నిమిషాలకు నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 26-07-2023

ఇట్లు
శ్రీ బి.డి గిరి
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్.
వాది తరపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి.

మా తండ్రి గారైన పల్లెర్ల సుబ్బారెడ్డి తండ్రి చెంచురామిరెడ్డికి చెందిన కల్లంవారిపాలెం లోని ఇంటికి సంబంధించిన 519/1986,520/1986 నంబర్లు గల ఒరిజినల్ డాక్యుమెంట్లు తీసుకొని ఈనెల 18వ తేదీ గురువారం కల్లంవారిపాలెం నుండి పంగులూరు స్టేట్ బ్యాంకు దగ్గరకు మోటార్ సైకిల్ పై బయలుదేరాము. డాక్యుమెంట్లు ఉన్న బ్యాగు ఎక్కడో పడిపోయింది. వాటిని ఎంత వెతికినా దొరకలేదు. దయచేసి ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ఇట్లు,
పల్లెర్ల శ్రీనివాసరెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి.
కల్లం వారి పాలెం (గ్రామం).
జె .పంగులూరు (మండలం).
బాపట్ల (జిల్లా)
సెల్ : 9959728646.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ అయిన గుంటూరు, గుంటూరు సిటీలోని శ్రీ పొట్టి శ్రీరాములు నగర్ రెండవ లైన్ కాపురస్తురాలు మెటికాల పుల్లారావు గారి రెండవ కుమార్తె మెటికాల సుబ్బలక్ష్మి గారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్ మరియు నా క్లయింట్ తల్లి గారైన మెటికాల వెంకటలక్ష్మి తేదీ: 23/01/1984న గుంటూరు అఖిలాంధ్ర శ్రీ పొట్టి శ్రీరాములు వివేక్ సమాజం తరపున సెక్రటరీ గారైన గుంటూరు కాపురస్తులు జొన్నకూటి శేషయ్య గారి కుమారుడు జొన్నకూటి రాధాకృష్ణమూర్తి గారి నుండి దస్తావేజు నెం: 374/1984 ఒరిజినల్ విక్రయ దస్తావేజు ద్వారా శ్రీ పొట్టి శ్రీరాములు నగర్ డాక్యుమెంట్ నెం: 229, చ॥ 10.48 సెం॥లో ప్లాట్ నెంబరు 302 నందు 39.1 చ.గ. గల స్థలము కొనుగోలు చేసి మా క్లయింట్ స్వాధీన అనుభవంలో ఉన్నది. ఈ ఆస్తికి చెందిన దస్తావేజులు మరియు కొన్ని దుస్తులు బ్యాగులో పెట్టుకుని 19-07-2024వ తేదీన మా క్లయింట్ మరియు మా క్లయింట్ తల్లిగారు ఇరువురూ గుంటూరు నుండి మార్కాపురం బస్సులో బయలుదేరి రాత్రి 9 గంటల సమయంలో మార్కాపురం చేరినారు. మార్కాపురం ఆర్‌టిసి బస్టాండు నుండి మా క్లయింట్ బాబాయి పెద్ద నీళ్ల ట్యాంకు (తర్లుపాడు రోడ్డులో ఉన్న) తొలుచూరి చెన్నయ్య, తండ్రి: చిన్న చెన్నయ్య ఇంటికి వెళ్లిన తరువాత బ్యాగు గుర్తుకురాగా కనిపించలేదు. బస్సులోనే మర్చిపోవడం జరిగింది. వెంటనే తిరిగి ఆర్‌టిసి బస్టాండుకు వచ్చి బస్సులో వెదికినా బ్యాగు కనిపించలేదు.

కావున పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింట్‌కు అందజేయవలసినదిగా మనవి చేయడమైనది. అలా చేయక సదరు దస్తావేజును ఉపయోగించి అక్రమ లబ్ది పొందాలనే ఉద్దేశ్యంతో నా క్లయింట్‌కు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తే నా క్లయింట్ తీసుకునే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయడమైనది.

ఇట్లు
జివిఎల్ కుమార్‌రెడ్డి
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9440703240.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అద్దంకి

O.S.No: 220/2023

Between :

ధూలిపాళ్ల శ్రీకాంత్ తండ్రి కోటేశ్వరరావు, వయసు 35 సంవత్సరాలు, జిరాయితి కొమ్మినేనివారిపాలెం, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి డి.ఎం.సి ...... వాది

Vs

కొండపల్లి నాగేశ్వరరావు తండ్రి సుబ్బారావు వయసు 47 సంవత్సరాలు, జిరాయితి రాజు గారిపాలెం మార్టూరు మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి డిఎంసి ...... ప్రతివాది

పై నంబరు దావాలో ప్రతివాదికి దావా సమను నిమిత్తం శ్రీయుత కోర్టు వారు తేది 14-08-2024 కి వేసియున్నారు. ఆ రోజున పై తెలిపిన శ్రీయుత కోర్టులో తేది 14-08-2024, ఉదయం 10.30 గంటలకు హాజరై ప్రతివాదికి ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకోవలసినది. ఆట్లుగానిచో మీ పరోక్షమందు విషయము తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది 14-08-2024

అద్దంకి
26-07-2024

ఇట్లు
తాళ్లూరి మార్తాశీను
B.A,.L.L.B
న్యాయవాది, అద్దంకి.
సెల్ నెం : 9949817331

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్ లో

O.S.No : 53/2024

Between:

రావూరి శ్రీకాంత్ @ యశస్వి శ్రీకాంత్ ....వాది

V/s

కోట శ్రీదేవి వగైరాలు ....ప్రతివాదులు

To

1.కోట కనత్కర్ సాయి S/o లేటు శ్రీనివాసరావు. R/o తిమిడిత పాడు గ్రామం, కారంచేదు మండలం పర్చూరు D.M.C.

2.కోట హేమంత్ సాయి.s/o లేటు శ్రీనివాస రావు. R/o తిమిడితపాడు గ్రామం, కారంచేదు మండలం. పర్చూరు D.M.C

పైకోర్ట్ నందు వాది ప్లైంట్ పరిహారం నిమిత్తం, మీ పై దావా దాఖలు చేయగా, సదరు దావానందు మీ హాజరు నిమిత్తం వాయిదాది.09-08-2024. కావున మీరు పైకోర్ట్ వారి యెదుట వాయిదా తేదీ.09-08-2024న ఉదయం గం. 10.30 ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారంతీర్మానం చేయబడునని, ఇందు మూలంగా తెలియ చేయుట మైనది.

// కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 09-08-2024.

పర్చూరు
తేదీ:20-07-24

ఇట్లు
పోతిని సురేంద్ర.
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి.
వాది తరపు అడ్వొకేట్స్, పర్చూరు.

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్ లో

O.S.No. 52/2024

Between

గోగినేని నిర్మల ... వాది

V/s

కోట శ్రీదేవి, వగైరాలు .... ప్రతివాదులు

To

1.కోట కనిత్కర్ సాయి S/o లేటు శ్రీనివాసరావు. R/O తిమిడితపాడు గ్రామం కారంచేదు మండలం, పర్చూరు D.M.C.

2. కోట హేమంత్ సాయి S/o లేటు శ్రీనివాసరావు. T/O తిమిడితపాడు గ్రామం కారంచేదు మండలం, పర్చూరు D.M.C.

పై కోర్ట్ నందు వాది ప్లైంట్ పరిహారం నిమిత్తం, మీ పై దావా దాఖలు చేయగా, సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది.09-08-2024. కావున మీరు పై కోర్ట్ వారి యెదుట వాయిదా తేదీ.09-08-2024 న ఉదయం గం.10.30ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందుమూలంగా తెలియ చేయుటమైనది.

// కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 09-08-2024.

పర్చూరు
తేదీ:20-07-24

ఇట్లు
పోతిని సురేంద్ర.
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి.
వాది తరపు అడ్వొకేట్స్, పర్చూరు.

NOTICE

మహారాజశ్రీ ఆరవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో మార్కాపురం

MVOP NO : 37/2022

పున్నమి శ్రీనివాస్ ... పిటిషనర్

వర్సెస్

S.భాస్కర్ అండ్ 2అదర్స్ .... రెస్పాండెంట్స్

To

R2) Sri Venkata Kanaka Durga travels,Rep by its proprietor, gullapalli Krishna Kishore, door no 20-6-77, chennu pati complex, Ongole Prakasam district, Owner of busbearing no AP 27UB7111,

పైనెంబర్ గల కేసును పిటిషనర్ నష్టపరిహారం నిమిత్తం దాఖలు చేయగా, మీకు నోటీసు నిమిత్తం కోర్టు ద్వారాను, పోస్టల్ ద్వారాను అనేక పర్యాయములు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచుండుట చేత శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటనకు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు కావున మీరు తేదీ: 23-08-2024న ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరుగాని లేదా మీ లాయర్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 23-08-2024

ఇట్లు
వేముల వెంకట పవన్‌కుమార్
అడ్వకేట్,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు.
సెల్ : 9885384348

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO 614/2019

IN

O.S.NO : 429/2019

దూదేకుల భానుబీ ..పిటిషనర్ / వాది

వర్సస్

దూదేకుల హూస్సేన్ సాహెబ్ ..రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,

5వ రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా

గోపిశెట్టి నారాయణ తండ్రి పెద్ద గురువయ్య, రియల్ ఎస్టేట్ వ్యాపారం, కొంగలవీడు రోడ్డు, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

పై నంబర్ పిటిషన్‌లో పిటిషన్ పరిహారం కోరుచూ పిటిషనర్ పిటిషన్ దాఖలు చేసినందున పై పిటిషన్‌లో నీవు కోర్టుకు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 06-09-2024వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10.30 నిమిషాలకి నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 26-07-2024

ఇట్లు
శ్రీ బి.డి గిరి,
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్.
పిటిషనర్ / వాది తరపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ ఒంగోలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S.NO : 434/2023

మధ్యలో :

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొప్పోలు బ్రాంచ్ తరఫున బ్రాంచ్ మేనేజర్ ...వాది

మరియు

నూతలపాటి రాజసుందరాచారి ...ప్రతివాది

To

ప్రతివాది

నూతలపాటి రాజసుందరాచారి,
తండ్రి కృష్ణమాచారి,
నివాసం : అల్లూరు గ్రామం & పోస్టు, కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ తీసుకొననందున కోర్టువారు మీకు నోటీసులు జారీచేయు నిమిత్తము తేదీ:12-08-2024కు వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయాలని ఉత్తర్వులు ఇచ్చివున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥10.30 ని.లకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ పరచుకొనగలరు. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 12-08-2024.

ఇట్లు
సి.బాలవర్ధిరాజు, MBA, LL.B.,
వాది తరఫున న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



కొండపి పోలీసు స్టేషన్‌లో పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ దామోదర్

ప్రజాశక్తి-కొండపి

శాంతి భద్రతల పరిరక్షణకు, ట్రాఫిక్ సమస్యల నివారణకు త్వరిగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం కొండపి పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ చుట్టూ పరిసరాలను పరిశీలించారు. శిథిల భవనాలను తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజ్ చేసిన వాహనాలను వారికే అప్పగించాలే తప్ప పోలీసు స్టేషన్‌లో ఉంచుకోకూడదన్నారు. లాకప్, రికార్డుల గదిని పరిశీలించి పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలన్నారు. నేరాల నియంత్రణపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సిబ్బంది గౌరవప్రదంగా వ్యవహరించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులకు అవగాహన కల్పించాల న్నారు. సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు క్రమశిక్షణతో నడుచుకోవాలన్నారు. అనంతరం కొండపి సర్కిల్ సిఐ కార్యాలయాన్ని కూడా సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొండపి సర్కిల్ సిఐ పాండురంగారావు, ఎస్ఐ కృష్ణబాజి, సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరు:

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ శుక్రవారం జరుగుమల్లి పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరిత గతిన పూర్తి చేసేలా పోలీసు అధికారులు కృషి చేయాలన్నారు. స్టేషన్ పరిధిలోని నేరాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్‌లోని లాకప్ గదులు, రిసెప్షన్ కంప్యూటర్ రూమ్, రికార్డుల నిర్వహణ, పోలీసు స్టేషన్ పరిసరాలను, క్రైమ్ మ్యాప్‌ను పరిశీలించారు. స్టేషన్‌లో పని చేస్తున్న సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. పోలీసు ప్రతిష్టను పెంటే విధంగా, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. జరుగుమల్లిలో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అక్రమ ఇసుక, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో శింగరాయకొండ సిఐ రంగనాథ్, జరుగుమల్లి ఎస్సై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న ఎరిక్షన్ బాబు

అదనపు ట్యాంకర్లు కేటాయించాలి

గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శికి గూడూరి ఎరిక్షన్ బాబు వినతి


ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారానికి అదనపు ట్యాంకర్లు కేటాయించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు కోరారు. ఈ మేరకు అమరావతిలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో భూగర్భజలాలు అడుగంటాయని, 70 శాతం బోర్లు మొరాయించాయన్నారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న ట్యాంకర్లు సరిపోవడం లేదని, నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. అదనపు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు అనుమతిని మంజూరు చేయాలని కోరారు. స్పందించిన శశిభూషణ్ కుమార్ ట్యాంకర్లు పెంచి నీటిని సరఫరా చేసేందుకు అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు.

అంబులెన్స్‌లో మహిళకు ప్రసవం

ప్రజాశక్తి-త్రిపురాంతకం

108 అంబులెన్స్‌లో ఓ మహిళకు సిబ్బంది సుఖ ప్రసవం చేశారు. పుల్లలచెరువు మండలం మానేపల్లి గ్రామానికి చెందిన తమటం ఆదిలక్ష్మికి ప్రసవవేదన అధికమవడంతో ఆమె భర్త కోటిరెడ్డి 108కు ఫోన్ చేశారు. అంబులెన్స్‌లో మానేపల్లి నుంచి త్రిపురాంతకం ప్రాథమిక వైద్య కేంద్రానికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం యర్రగొండపాలెం ఏరియా హాస్పిటల్‌కి రెఫర్ చేశారు. త్రిపురాంతకం మండలం రామసముద్రం వద్ద ప్రసవ వేదన అధికమవడంతో అంబులెన్స్‌ను ప్రక్కన ఆపి అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వెన్నా గాలిరెడ్డి, పైలెట్ ధూపాటి శ్రీను అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం చేశారు. పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చినట్లు సిబ్బంది తెలిపారు. అనంతరం తల్లీబిడ్డను యర్రగొండపాలెం ఏరియా వైద్యశాలలో చేర్పించారు. దీంతో ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.


చోరీకి గురైన పూల దుకాణం

పూల దుకాణంలో చోరీ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణం గడియారం స్తంభం సెంటరులోని ఖాజావలికి చెందిన పూల దుకాణంలో శుక్రవారం తెల్లవారు జామున చోరీ జరిగింది. రూ.1.20 లక్షల మేర నగదు అపహరించినట్లు దుకాణం యజమాని ఖాజావలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పట్టణ ఎస్ఐ షేక్ అబ్దుల్ రెహమాన్ శుక్రవారం ఉదయం దుకాణాన్ని పరిశీలించారు. తాళం పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. ఈ మేరకు పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. చోరీకి పాల్పడిన వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఈవోపీఆర్డీ ఊహారాణి అన్నారు. మండలంలోని ఐలవరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భట్టిప్రోలు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటరమణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఊహారాణి మాట్లాడుతూ బాల్యవివాహాలు చేపట్టడం ద్వారా బాలికలు చిన్న వయసులోనే అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసిందన్నారు.


మాట్లాడుతున్న ఈవోపీఆర్డీ ఊహారాణి

బైక్‌ను ఢీకొన్న ఆటో.. నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - పంగులూరు

వేగంగా వెళుతున్న ఆటో, ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. మండలంలోని బైట మంజులూరు సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగింది. హైవే సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. ఫిరంగిపురం మండలం తాళ్లూరుకు చెందిన టి.మణికంఠ తన ఆటోలో గుంటూరు నుండి మేదరమెట్ల వెళుతున్నాడు. మండలంలోని బయట మంజులూరు సమీపంలో ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొని ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడిన నలుగురిని చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-చీమకుర్తి

ఉప్పలపాడు నుంచి చీమకుర్తి వరకు 33 కేవీ విద్యుత్ లైన్‌లో పిఎంఐ పనులు జరుగుతున్నందున శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ వి.శ్రీనివాసరావు తెలిపారు. చీమకుర్తి మరియు నార్త్ సబ్‌స్టేషన్ పరిధిలోని చీమకుర్తి, ఆర్‌ఎల్‌పురం పరిధిలోని గ్రానైట్ పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

స్వేచ్ఛను హరించే 'కొత్త నేర చట్టాలు'

(మొదటిపేజీ తరువాయి)

జరగకుండానే ఏకపక్షంగా వ్యవహరించారన్నారు. జూలై ఒకటి నుండి అమల్లోకి తీసుకువచ్చారన్నారు. సెక్షన్ 111 తీసుకొచ్చి రాజకీయ పార్టీలు, నాయకులు, కార్యకర్తలు ప్రజల పక్షాన నిలవకుండా, వారికి వాటి కుటుంబ సభ్యులు ఎటువంటి ఆశ్రమం ఇవ్వకుండా ఉండేలా కఠిన శిక్షలను అమలులోకి తెచ్చారన్నారు. ఎటువంటి బెయిల్ రాని ఉపా చట్టాన్ని రద్దు చేయాలని ఉద్యమాలు చేస్తుంటే, వాటి స్థానంలో 113వ సెక్షన్‌కు మార్చారన్నారు. రాజద్రోహం చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు కోరిన నేపథ్యంలో సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించిన కారణంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కోర్టు వరకు ఎందుకు తామే రద్దు చేస్తామని రాజద్రోహం చట్టాన్ని రద్దు చేసిందన్నారు. వాటి స్థానంలో 124 (ఏ) సెక్షన్ తీసుకొచ్చి జీవితకాల శిక్ష పడేలా తెచ్చారన్నారు. ఆత్మహత్యకు పాల్పడటం నేరం చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఒకవైపు న్యాయవాదులు పోరాడుతుంటే, అధికారుల ఎదుట తమ నిరసన తెలిపేందుకు నిరాహార దీక్ష పేరుతో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన అది నేరంగా భావించే 226 చట్టాన్ని అమలులోకి తెచ్చారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌లో భూయాజమాన్య హక్కును ప్రజలకు దూరం చేసేలా చట్టాన్ని తెచ్చారని, పోలీసులే న్యాయం చేసేలా కొత్త చట్టాలను రూపొందించారన్నారు. దేశంలో అధికారులు, పోలీసు వ్యవస్థకు మరిన్ని అధికారాలు ఇచ్చేలా కొత్త నేర చట్టాలు ఉన్నాయని, వీటితో సామాన్య ప్రజల హక్కులు కోల్పోతారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నూతన నేరచట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సదస్సులో సిపిఎం జిల్లా నాయకులు జివి కొండారెడ్డి, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి సాగర్, సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ఐలు జిల్లా కార్యదర్శి ఎండి యాసిన్, ప్రజాతంత్ర ఐక్యవేదిక నాయకులు, సీనియర్ న్యాయవాది పి గోవిందయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


పూర్తిగా కాలిపోయిన బైక్‌లు

స్కూటీ, సెల్‌ఫోన్ దొంగిలించి..

మూడు బైక్‌లు, సోడాబండికి నిప్పు

దుండగుల చర్యపై పలు అనుమానాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

చోరీకి వచ్చిన గుర్తు తెలియని దుండగులు ఇంటి ముందు నిలిపి ఉంచిన స్కూటీ తో పాటు సెల్‌ఫోన్ దొంగలించి సమీప ఇంట్లో నిలిపి ఉంచిన మూడు బైక్‌లు, సోడా బండిని తగలబెట్టిన ఘటన మార్టూరు సమీపంలోని కోనంకి గ్రామంలో చోటుచేసుకుంది. సీఐ రాజశేఖరరెడ్డి కథనం ప్రకారం.. కోనంకి గ్రామానికి చెందిన షేక్ ఖాజావలి కర్ణాటక రాష్ట్రం బళ్లారిలో వ్యవసాయ పనులు చేసుకుంటూ అప్పుడప్పుడు స్వగ్రామం కోనంకి వచ్చి సోడా బండి నిర్వహిస్తుంటాడు. ఇటీవల తన ఇంటి ఆవరణలోలో బైక్‌తో పాటు సోడా బండిని పెట్టి బళ్లారి వెళ్లాడు. అదే ఇంటి ఆవరణలో సమీపంలోని ఖాజావలి సమీప బంధువులు కూడా తమ బైక్‌లను నిలిపి ఉంచుతున్నారు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి తర్వాత ఇంటి ఆవరణలో ఉన్న మూడు బైక్‌లు, సోడా బండి ఒక్కసారిగా మంటల్లో కాలిపోతుండగా గమనించిన స్థానికులు మంటలను ఆర్పటానికి ప్రయత్నించారు. అప్పటికే మూడు బైకులు, సోడా బండి పూర్తిగా దగ్ధమయ్యాయి. అదే సమయానికి ఖాజావలి ఇంటికి సమీపంలో నిలిపి ఉంచిన సోదరుడి స్కూటీతో పాటు సెల్‌ఫోన్ కూడా చోరీకి గురయ్యినట్లు గుర్తించిన ఖాజా వలి కుమారుడు జరిగిన ఘటనపై పలు అనుమానాలు ఉన్నట్లు సీఐకి ఫిర్యాదు చేశారు. ఈ ప్రమాదంలో తాళం వేసి ఉన్న ఇంట్లోకి మంటలు వ్యాపించి బీరువాలో ఉన్న బట్టలు, సామానులు కాలిపోయాయి. బాపట్ల నుండి క్లూస్ టీం వచ్చి ఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజశేఖరరెడ్డి తెలిపారు.


గాయపడిన ఒరిస్సా కార్మికుడు టూనా

స్కూటీ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

స్కూటీ అదుపుతప్పి యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన మంగలిపాలెం డొంక వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. 108 సిబ్బంది కథనం ప్రకారం మార్టూరు సమీపంలోని ఇసుక దర్శి పాండురంగ స్వామి ఆలయం వద్ద డాబా హెూటల్‌లో పనిచేస్తున్న ఒరిస్సా కార్మికులు టూనా, బఫున్ హెూటల్ పని మీద చిలకలూరిపేటకు వెళ్లి తిరిగి మార్టూరు వస్తున్నారు. ఈ క్రమంలో లక్కీ రోడ్ లైన్స్ వద్ద స్కూటీ ఒక్క సారిగా అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టూనా తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. బఫున్‌కు స్వల్పగాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను గుంటూరు సర్వజన సమగ్ర వైద్యశాలకు తరలించారు.

అసెంబ్లీలో గళం విప్పిన కొండయ్య

ప్రజాశక్తి - చీరాల


ఎంఎల్ఎ కొండయ్య

శాసన సభ్యులు కొండయ్య అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం తొలి సారి మాట్లాడారు. తనకు 16వ శాసన సభలో అడుగు పెట్టేందుకు అవకాశం కల్పించిన చీరాల నియోజకవర్గ ప్రజలు, సిఎం చంద్ర బాబు, మంత్రి లోకేష్, అచ్చం నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ పాలనలో అంతా విధ్వంసం చేశారని ఆరోపించారు. వైసిపి నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. తనకు రాజకీయ గురువు స్పీకర్ అయ్యన్న పాత్రుడుకు అభినందనలు తెలుపుతూ మరో గురువు ఎర్రమనాయుడుకు నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థికి జాతీయ ద్వితీయ ర్యాంకు

ప్రజాశక్తి అద్దంకి


ఘంటసాల రవితేజ

ఆల్ ఇండియా ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ లో పట్టణానికి చెందిన ఘంటసాల రవితేజ 2వ ర్యాంకు సాధించారు. పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు ఆ విద్యార్థిని అభినందించారు. సందర్భంగా పట్టణానికి చెందిన రిటైర్డ్ జడ్జి కొత్తమాసు మురళీకృష్ణ, అచ్యుతరావు విద్యార్థి ఉన్నత చదువు కోసం స్పందించారు. రూ.2లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఆర్యవైశ్య సంఘం తరపున కూరపాటి రామకోటేశ్వరరావు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చీరాల ఉప విద్యాశాఖ అధికారి ఎం నిర్మల

డిప్యూటి డిఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని చందలూరు జెడ్పి ఉన్నత పాఠశాలను చీరాల ఉప విద్యా శాఖ అధికారిణి ఎం నిర్మల శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయుల డైరీలను, పాఠ్యాంశాల బోధనా ప్రణాళికను పరిశీలించారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. గత ఏడాది 9 ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనాలు, 5 ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించినందుకు పాఠశాల సిబ్బందిని అభినందించారు. పాఠశాల పురోభివృద్ధికి సూచనలు చేశారు. శిక్షా సప్తహ్ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ కంటెంట్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం చందలూరు గిరిజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైకు బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి సతీమణి శైలజ పుట్టినరోజు సందర్భంగా తిమ్మాయపాలెం ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలకు మైక్‌సెట్, విద్యుత్ గంట శుక్రవారం బహుకరించారు. ఈసందర్భంగా జరిగిన సభకు హెచ్ఎం సర్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీరామచంద్రమూర్తి తన కుటుంబంలో ప్రతి శుభ కార్యక్రమాన్ని విద్యాలయాలకు సేవ చేసే దినంగా మలుచుకొని ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. అనంతరం పుట్టినరోజు కేక్ కట్ చేసి శ్రీరామచంద్రమూర్తి శైలజ దంపతులను సన్మానించారు. ఈ సభలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, ఎజి షేక్ మహమ్మద్ రఫీ, మాజీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ, దేవపాలన పాల్గొన్నారు.

అక్రమ పట్టాలు రద్దు చేసి

అర్హులైన పేదలకు ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్

ప్రజాశక్తి - ముండ్లమూరు

పూరిమిట్ల పంచాయతీలోని 18.50 ఎకరాల వాగు పోరంబోకు భూమిని అక్రమార్కుల నుండి కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. గ్రామస్తులతో కలిసి ఆక్రమణకు గురైన వాగు పోరంబోకు భూమిని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తరతరాలుగా 18.50 ఎకరాల వాగు పోరంబోకు భూమిలో సాగుకు యోగ్యంగా ఉన్న పదిన్నర ఎకరాల భూమిని తమ పూర్వీకుల కాలం నుండి సాగు చేసుకుంటున్నామని తెలిపారు. ఆ వాగులో ఉన్న నీటితో తమ పశువులు, మేకలను మేపుకుంటున్నామని తెలిపారు. ఇటీవల విజయవాడకు చెందిన కొందరు వ్యక్తులు వాగు పోరంబోకు భూమికి ఇరువైపులా పట్టా భూములు కొన్నారని, మధ్యలో ఉన్న వాగు పోరంబోకు భూమినంతా చదును చేసి కంచ వేశారని తెలిపారు. ఆ భూమిని ఆక్రమించే ప్రయత్నం చేయడాన్ని తాము స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను కలువగా సమస్యను పరిశీలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. దీనితో అధికారులు కదిలారని తెలిపారు. ప్రభుత్వ భూమి చుట్టూ భూ ఆక్రమణ దారులు వేసిన కంచను తొలగించారని తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ వాగు పోరంబోకు భూమితో పాటు ప్రభుత్వ డికె భూమి మూడు ఎకరాల పైగా అక్రమార్కులు కాజేశారని ఆరోపించారు. దీనితో పాటు 10.50 ఎకరాల డికె భూమిని వేరే గ్రామాల వారు, అనర్హులు అక్రమంగా పట్టాలు పొందారని అన్నారు. వీటిని కూడా ప్రభుత్వ స్వాధీనం చేసుకొని అర్హులైన దళితులు, పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనర్హుల చేతుల్లోని భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోకపోతే తాము పేదలను కదిలించి అర్హులు సాధించుకునే విధంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ భూము లన్ని అక్రమార్కులు కాజేస్తుంటే పాలకులు గుడ్లప్పగించి చూస్తున్నారని అన్నారు. పేదలు ఎక్కడైనా నిలవ నీడ కోసం జానెడు జాగాలో గుడిసెలు వేసుకుంటే అరెస్టులు చేసే ప్రభుత్వం అక్రమార్కుల జోలికి ఎందుకు పోవట్లేదని ప్రశ్నించారు. అనేక గ్రామాల్లో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు అన్నారు. ప్రభుత్వ భూముల సమగ్ర వివరాలన్నీ తీశామని, భూ అక్రమణాల నుండి అక్రమార్కుల చిట్టాలన్నీ బయటకు తీస్తామని అన్నారు. పూరిమెట్ల పేదలు చేస్తున్న పోరాటానికి సంపూర్ణంగా అండదండలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన యడ్లపల్లి ఇర్మియా, చింతలపూడి ఏలియా, తలారు లాజర్, గోచిపాతల సుబ్బారావు, జి ఏసేబు, యడ్లపల్లి శ్రీను పాల్గొన్నారు.

ప్రగడ కోటయ్య సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - చీరాల

చేనేత పరిశ్రమ రక్షణ కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధులు ప్రజాభందు ప్రగడ కోటయ్యని, ఆయన సేవలు మరువలేనివని ఎంఎల్ఎ కొండయ్య తనయుడు డాక్టర్ మహేంద్రనాద్ అన్నారు. ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా పట్టణంలోని వాడరేవు బస్టాండ్ సెంటర్లో ఉన్న ప్రగడ కోటయ్య విగ్రహానికి 5వ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి, నాయకులుతో కలసి పూలమాల వేసి నివాళులర్పించారు. చేనేతల అభివృద్ధి కోసం ఉద్యమించారని అన్నారు. కార్మికుల ఆర్థిక ఎదుగుదలకు ప్రగడ కోటయ్య పనిచేసారని అన్నారు. గుంటూరు జిల్లా నిడుబ్రోలులో ప్రగడ వీరభద్రుడు, కోటమ్మ దంపతులకు 1915 జూలై 26న జన్మించి అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని అన్నారు. స్వరాజ్య పోరాటంతోపాటు సామాజిక సమానత్వం కోసం పోరాడిన చైతన్యమూర్తని అన్నారు. 1952 నుండి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా సేవలు అందిస్తూ 1995లో మరణించే వరకు రాజ్యసభ సభ్యునిగా పనిచేశారని గుర్తు చేశారు. మచ్చలేని నాయకుడిగా ఆదర్శ జీవితం గడిపారని అన్నారు. 1945లో ఏర్పడిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ వీవర్స్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని చెప్పారు. ప్రగడ కోటయ్య సేవలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను పాల్గొన్నారు.

రేపల్లె : చేనేత ఉద్యమ సూర్యుడు, ప్రజా బంధు ప్రగడ కోటయ్య 109వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కోటయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు పట్టెం శ్రీనివాసరావు మాట్లాడారు.


ప్రగడకు నివాళులు అర్పిస్తున్న డాక్టర్ మహేంద్రనాద్

కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావుకు, రిటైర్డ్ పారామెడికల్ ఆఫీసర్ నారాయణం రామమోహనరావు, జొన్నాదుల నాగరాజు, కున్నర్ల సుబ్బారావు, సీనియర్ జర్నలిస్టు రాచాభత్తునీ శ్రీనివాసరావు, అడిగోపుల రాంబాబు, ఘట్టు రాఘవయ్య, కాళేశ్వరరావు, అరుణోదయ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జానం మురళీకృష్ణ, అడిగోపుల చాముండీ ప్రసాద్, పట్టెం లీలాకృష్ణ, కందుల సురేష్, జొన్నాదుల సాంబశివరావు, అడిగోపుల రెడ్డియ్య, బట్టు ప్రభాకరరావు, మాచర్ల పాండురంగ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : చేనేత రంగానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి చేనేత కార్మికుల సంక్షేమమే ఊపిరిగా పని చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు ప్రగడ కోటయ్య చిరస్మరణీయులని బీసీ సెల్ రాష్ట్ర నాయకులు దివి రాంబాబు అన్నారు. ప్రగడ కోటయ్య 109వ జయంతిని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో వంగర శ్రీనివాస చక్రవర్తి, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, మాచర్ల వెంకట బ్రహ్మం బాబు, తెలుగుదేశం మండల అధ్యక్షులు మల్లాది రామకృష్ణ పాల్గొన్నారు.


బ్యాంక్ శాఖను ప్రారంభిస్తున్న ధారాసింగ్ నాయక్

అందుబాటులో సెంట్రల్ బ్యాంక్

ప్రజాశక్తి - బాపట్ల

సూర్యలంక బీచ్ రోడ్డు వివేకానంద కాలనీ అడ్డరోడ్డు వద్ద సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన శాఖను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోనల్ ప్రధాన అధికారి ధారా సింగ్ నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రభుత్వ రంగ సంస్థని, 5181 శాఖను ప్రారంభించినట్లు తెలిపారు. డిపాజిట్ స్కీమ్స్, రిటైల్ లోన్స్, వ్యవసాయ రుణాలు, ప్రభుత్వ అనుబంధ పథకాలకు రుణ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఖాతాదారుల సౌకర్యం మేరకు సురక్షితమైన డిపాజిట్ లాకర్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని పట్టణ, గ్రామీణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్యాంకు ప్రాంతీయ అధికారి ఇ వెంకటేశ్వరరావు, ప్రసన్నరాణి, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ బికె ప్రసాద్, చీఫ్ మేనేజర్ ఆర్ మణిమేఘలై పాల్గొన్నారు.

పర్యావరణాన్ని రక్షించుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల


మొక్కలు నాటుతున్న యుబి బ్యాంకు మేనేజర్ విక్టోరియ

పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి బాల్యం నుండే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మండలంలోని చెరువు జమ్ముల పాలెం యూనియన్ బ్యాంక్ మేనేజర్ విక్టోరియా అన్నారు. యుబి బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. పరిసరాల పరిశుభ్రత తోపాటు విద్యార్థులు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం ప్రకాశవర్ధిని, శ్యామ సుందరి, వేముల నాగవర్ధిని పాల్గొన్నారు.

కొల్లూరు : యుబి బ్యాంక్ మేనేజర్ ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో శ్రీ సాయి వాసవి విద్యా నికేతన్ స్కూలు విద్యార్థులకు 200 మొక్కలు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు, రిటైర్డ్ పీఈటీ గుమ్మడి రామ్మోహనరావు, బ్యాంకు సిబ్బంది సూరిబాబు, బెన్ శ్యామ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తంగిరాల వెంకటేశ్వర్లు

అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - అద్దంకి

అంగన్‌వాడి కార్యకర్తలు గత ప్రభుత్వం హయంలో 42రోజులు సమ్మె కాలంలో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని మోదపల్లి, కలవకూరు సెక్టార్ల సమావేశం కొరిశపాడు ప్రాజెక్ట్ ఆఫీసులో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి జి శారద, సభ్యులు పాల్గొన్నారు.


తహశీల్దారుగా బాధ్యతలు తీసుకున్న పద్మావతి

తహశీల్దారుగా పద్మావతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

నూతన తహశీల్దారుగా చక్రవరం పద్మావతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రేపల్లె ఆర్డీఒ కార్యాలయంలో డిఎఒగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, రెవెన్యూ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే చట్టబద్ధంగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆమెను అభినందించారు.

పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన ఎస్‌పి

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పోలీస్ స్టేషన్‌ను ఎస్‌పి దామోదర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. స్టేషన్ సమస్యలపై ఆరా తీశారు. రికార్డులు పరిశీలించారు. సర్కిల్ పరిధిలో వివిధ కేసులు, వివరాలు ఇతర సమస్యలపై సీఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు అందచేశారు. పొదిలి మండలంలోని సర్పంచులతో మాట్లాడుతూ ప్రతి వాహనం నెంబర్ ప్లేట్లపై రాజకీయ పరమైన, ఇతర విచిత్రమైన స్టిక్కరింగ్ బొమ్మలు, పేర్లు ఉంటే తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాలపై ఏ తాలూకా సంబంధించిన స్టిక్కరింగ్, పేర్లు ఉండకూడదన్నారు. అలా స్టిక్కరింగ్ తీయకుండా వినకుండా ఉంటే పదివేల రూపాయలు జరిమానా విధించాలని సూచించారు. పట్టణంలో ఈవ్‌టీజింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ముమ్మరంగా నిర్వహించి ఎవరినీ వదలొద్దని అన్నారు. పోలీసు నియమ నిబంధనలను అతిక్రమిస్తే తమదైన శైలిలో చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పొదిలి పట్టణంలో ట్రాఫిక్ సమస్య తన దృష్టికి వచ్చిందని, దానిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పొదిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పిల్లలతో కాసేపు సరదాగా గడిపి చిన్నారి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. తరువాత సమీపంలో సర్కిల్ కార్యాలయం కోసం మరమ్మతులు చేస్తున్న పాత పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించి పనులు ఎంత వరకు వచ్చాయని సిఐని అడిగి తెలుసుకున్నారు. తరువాత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకును సందర్శించారు. అక్కడ జరుగుతున్న వ్యాపార లావాదేవీలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆయన మర్రిపూడి పోలీస్ స్టేషన్‌ను కూడా ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. మండలంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పొదిలి సిఐ మల్లికార్జునరావు, పొదిలి, మర్రిపూడి ఎస్ఐలు కోటయ్య, శివ బసవరాజు సిబ్బంది పాల్గొన్నారు.



పొదిలి పోలీసు స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్‌పి దామోదర్

సేవా సంకల్ప్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం సంతనూతలపాడు సబ్ రిజిస్టార్ షేక్ ఇస్మాయిల్ షరీఫ్ కుమార్తె షేక్ సల్మా పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ షరీఫ్ మాట్లాడుతూ సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ చేసే ఏ కార్యక్రమాలకైనా తనవంతు సహాయం చేస్తానని తెలియజేశారు. ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా దానిలో భాగస్వాములై మా సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవ చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం సేవా సంకల్ప ట్రస్ట్ కమిటీ సభ్యులు సబ్ రిజిస్ట్రార్‌ను శాలువాతో సన్మానించారు. అన్నదానం చేయదలచిన వారు 9985222807, 9493430950, 6302227382, 9618892535లను సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వేమా కవిత, వైస్ చైర్మన్ షేక్ హసీనా బేగం మాట్లాడుతూ పిల్లలకు నగలు, నట్ర కొనిస్తారు కానీ, మీరు వారిని ఏకంగా పుణ్యంలో భాగస్వాములు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ వేమా ధనలక్ష్మి, షేక్ హాజీరా బేగం సెక్రటరీ చివుకుల రామ్‌గోపాల్, జాయింట్ సెక్రటరీ కంకణం పాటి వెంకటేశ్వర్లు, సభ్యులు పావులూరి నారాయణస్వామి చౌదరి, శీలం మల్లారెడ్డి, కొప్పోలు శ్రీనివాసరావు, వేమా నాగరాజు, కొత్తపల్లి ఆంజనేయులు, సుధారాణి, సుదర్శి రవీంద్రబాబు, ఎస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలో ముస్లింల కోసం శ్మశాన వాటిక కావాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ కనిగిరి రెవెన్యూ డివిజన్ అధికారి జాన్ ఇర్విన్‌కు తెలిపారు. శుక్రవారం కనిగిరి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలోని ఆర్‌డిఒ జాన్ ఇర్విన్‌కు ఒక వినతిపత్రం అందజేశారు. కనిగిరి పట్టణంలోని తూర్పు భాగాన ఎన్జీవో కాలనీ, శివనగర్ కాలనీ, రాజీవ్ నగర్, బీసీ కాలనీ తదితర ప్రాంతాలల్లో సుమారు 10 వేలు మంది ముస్లిములు ఉన్నారని తెలిపారు. కనిగిరి పట్టణంలోని ఒంగోలు రోడ్‌లో చాలా చిన్న శ్మశాన వాటిక ఉంది. తూర్పు భాగాన ఉన్న కాలనీ ఇళ్లలో నుంచి చనిపోయిన వారిని ఒంగోలు రోడ్డులోని శ్మశాన వాటికకు తీసుకొని వెళ్లాలంటే చాలా దూరంగా ఉంటూ ఇబ్బంది పడుతున్నారు. కనుక ముస్లిముల కోసం ప్రత్యేకంగా తూర్పు దిశలో శ్మశాన వాటిక స్థలం ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఆర్డిఓ జాన్ ఇర్విన్ సానుకూలంగాను స్పందించి శ్మశాన వాటిక స్థల కేటాయింపునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు.



ఆర్డీవోకి వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్



ఎస్‌వికెపి కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి: ఎస్ఐ

ప్రజాశక్తి-పొదిలి

సైబర్ నేరాలు, మత్తు పదార్థాల పట్ల కళాశాల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పొదిలి ఎస్ఐ కోటయ్య హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఎస్వికెపి డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. సైబర్ క్రైమ్ విషయంలో సెల్‌ఫోన్ వినియోగించే ప్రతి ఒక్కరూ తమకు సంబంధించిన డేటాను జాగ్రత్త చేసుకోవాలన్నారు. ప్రకటన రూపంలో సామాజిక మాధ్యమాలలో వస్తున్న లింకులను ఉపయోగిస్తే ఆర్థికంగా నష్టపోయే ప్రమాదాలు ఉన్నాయని హెచ్చరించారు. అదే విధంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు అయితే జీవితంలో ఉన్నత స్థానాలను కోల్పోతారని, జీవితం అయోమయం అవుతుందన్నారు. మత్తు పదార్థాలు ఇతర డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను ఆయన వివరించారు. తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా మంచి విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గునుపూడి చెంచు సుబ్బారావు(జి.సి), ప్రిన్సిపాల్ పి నాగేశ్వరరావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

'కౌలు' రుణాలకు బ్యాంకర్లు సహకరించాలి

ప్రజాశక్తి-పొదిలి

కౌలు రైతులకు రుణాల మంజూరుకు బ్యాంకర్లు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి ఎస్కే జైనుల్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మండలంలో ఇటీవల రెవెన్యూ శాఖ ద్వారా తమ సిబ్బంది గ్రామాల వారీగా గుర్తించిన కౌలు రైతుల వివరాలను బ్యాంకు మేనేజర్‌కు అందజేశారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు రెవెన్యూ సిబ్బంది సహకారంతో మొదటి విడతగా 900 మంది కౌలు రైతులను గుర్తించి వారికి అర్హత కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన కౌలు రైతులకు రుణాల మంజూరు ఇతర విషయాల్లో బ్యాంకర్లు సహకరించి తోడ్పాటు అందించాలన్నారు.



బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్‌కు కౌలు రైతుల వివరాలు ఇస్తున్న వ్యవసాయాధికారి

సబ్సిడీపై జొన్నలు పంపిణీ

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండలం నందనవనం రైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడీపై జొన్నలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై అందించే వ్యవసాయ పరికరాలను, విత్తనాలను రైతులు ఉపయోగించుకొని వ్యవసాయ రంగంలో మంచి లాభాలు అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్ ఏ నాగేశ్వరరావు, సర్పంచ్ పరిశపోకు కపారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ, పరిశపోగు ఏసు, మాజీ ఎంపీటీసీ పెన్నా గురవయ్య, ఆకుపాటి శ్రీనివాసులు, వెంకట శివన్నారాయణ, గంధం ఆదినారాయణ, చిలకా కోటేష్, కొప్పు సత్యం, బత్తుల రంగయ్య, కొవూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

సబ్సిడీపై ప్రభుత్వం అందించే గడ్డి విత్తనాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని డీజీ పేట మాజీ ఎంపీటీసీ గోదాసు జయరాములు అన్నారు. 75 శాతం సబ్సిడీపై ప్రభుత్వం అందించే పీసీ-6 గడ్డి జొన్న విత్తనాలను శుక్రవారం డిజిపేట పశు వైద్యశాలలో పశు పోషకులకు పంపిణీ చేశారు. మండలానికి 2500 కేజీల పశుగ్రాసం విత్తనాలు వచ్చినట్లు పశువైద్యులు షేక్ మునీర్ తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో పశుగ్రాస విత్తనాలను 75 శాతం సబ్సిడీతో ఒక్కొక్కరికి ఐదు కేజీల వంతున పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. విత్తనాల అవసరమైన పశు పోషకులు రైతు సేవ కేంద్రాల వద్దకు వెళ్లి 25 శాతం నగదు చెల్లించి పశుగ్రాసం విత్తనాలను పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీజీ పేట మాజీ ఎంపీటీసీ గోదాసు జయరాములు, పశు వైద్యులు డాక్టర్ షేక్ మునీర్, పావలి శ్రీహరి, పశువైద్య సిబ్బంది, పశుపోషకులు పాల్గొన్నారు.



పాడి రైతులకు మెలకువలు నేర్పుతున్న శాస్త్రవేత్త డాక్టర్ లీలా కృష్ణ

యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి-దర్శి

పాడి రైతులు పశుపోషణలో యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ లీలా కృష్ణ అన్నారు. పాడిపశువులలో అధిక దిగుబడులు ఇచ్చేందుకు రైతులకు సలహాలు, సూచనలు అందించారు. పాడిపశువులలో వచ్చే రోగ నివారణ చర్యలపై రైతులకు వివరించారు. ఈ ప్రాంతంలో పాడిపరిశ్రమ ఎక్కువగా ఉంటుందని, రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు, పాలఉత్పత్తిని పెంచేందుకు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ శివ, బిఎఐఎఫ్ ప్రతినిధులు, పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి -కొనకనమిట్ల

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ అధ్యక్షతన శనివారం జరుగుతుందని ఎంపిడిఓ సుగుణమ్మ తెలిపారు. ఈ సమావేశానికి జడ్‌పిటిసి, మండల ప్రాదేశిక సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు హాజరవుతారన్నారు. మండల స్థాయి అధికారులు వారి శాఖల నివేదికలతో విధిగా హాజరు కావాలన్నారు.

ఆగస్టులో భవన కార్మికుల సమ్మేళన సభ

ప్రజాశక్తి-పొదిలి

మండల కేంద్రమైన మర్రిపూడిలో ఆగస్టు మొదటి వారంలో మండల స్థాయి మాదిగ భవన కార్మికుల సమ్మేళన సభ నిర్వహించనున్నట్లు జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ పిలుపునిచ్చారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు ప్రతి మాదిగ పల్లెలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించాలని అన్నారు. జెండా దిమ్మెలు కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో వర్గీకరణ విషయాలను ప్రతి ఒక్కరికీ తెలిసేలా వివరించాలన్నారు. భవన కార్మికుల సమ్మేళన సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నాయకులు అందరూ హాజరై సభను జయప్రదం చేయాలని బాబురావు కోరారు.

విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని హనుమంతునిపాడు మండల తహశీల్దారు కిషోర్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దాసరపల్లి, కోటతిప్పల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థులకు అందించే భోజనం రుచికరంగా ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ప్రభుత్వాసుపత్రిలో సబ్ కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం ప్రభుత్వాసుపత్రిని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యం గురించి ఆరా తీశారు. రోగులతో మాట్లాడి వైద్యశాలలో అందుతున్న సదుపాయాలను, వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. కంభం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, కంభం ఆసుపత్రికి వస్తున్న రోగులకు నాణ్యమైన వైద్యం అందేలా చూడాలంటూ వైద్యులను, అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణాలను పరిశీలించారు.



డిజిటల్ వనరుల వినియోగం గురించి వివరిస్తున్న ప్రిన్సిపాల్ రేష్మ

డిజిటల్ వనరుల వినియోగంపై..
అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

డిజిటల్ వనరుల వినియోగంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ అన్నారు. శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం పాఠశాలల్లోని డిజిటల్ వనరులపై పలు కార్యక్రమాలు నిర్వహించారు. 21వ శతాబ్దపు బోధనలో భాగంగా డిజిటల్ వనరుల వినియోగానికి అత్యధిక ప్రాముఖ్యత ఉందన్నారు. ఐఎఫ్‌పి ప్యానల్స్, ట్యాప్స్, కంప్యూటర్ సిస్టం, ఇంటర్నెట్ కనెక్షన్, రూటర్, ఆండ్రాయిడ్ బాక్స్ తదితరాలపై అవగాహన కల్పించారు. ఐఎఫ్‌పి సిస్టమ్స్ ఎలా కనెక్ట్ చేయాలి, తెలుగు టైపింగ్, వాయిస్ టైపింగ్ చేసే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.


చర్చి ప్రారంభంలో సంఘస్తుల ప్రార్థనలు

తెలుగు బాప్టిస్టు చర్చి ప్రారంభం

ప్రజాశక్తి-పామూరు

పామూరు మండలం కోడిగుంపల పంచాయతీ పరిధిలో గల మీరాపురం గ్రామంలో నూతన తెలుగు బాప్టిస్ట్ చర్చిని శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో పామూరు మండల నాయకులు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల ఎంపీపీ గంగసాని లక్ష్మి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, పోలినేని శ్రీనివాసులు, కరణం వెంకటరావు, మన్నెం మాధవ, కొప్పల్లి నాగరాజు, మాటూరి మహేష్, ఎలికా అచ్చయ్య, ఎలియాజర్, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ సాల్మన్ రాజు, పాస్టర్లు చిట్టిబాబు, ఎలీషా, రవి, కృపయ్య, ప్రశాంత్, రాజేష్, వెంగయ్య, ప్రేమ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నకిలీ మందులపై తనిఖీలు చేయాలి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మెడికల్ షాపుల్లో నకిలీ మందులు విచ్చలవిడిగా రోగులకు విక్రయిస్తున్నారని, అధికారులు వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై రవీంద్రబాబు కోరారు. ప్రజలను మోసం చేయడానికి కొన్ని ప్రముఖ బ్రాండ్లను పోలిన మందులు (నకిలీ మందులు) మార్కెట్లో చెలామణి అవుతున్నాయని అన్నారు. పెద్ద మెడికల్ షాప్‌లో 15 శాతం డిస్కౌంట్ ఇస్తూ అడిగిన కంపెనీ లేవని, వేరే కంపెనీ మందులున్నాయని నకిలీ మందులు ఇస్తున్నారని అన్నారు. ఆ మందులు కొని రోగులు రోగం తగ్గక గుంటూరు, విజయవాడ, హాస్పిటళ్లకు వెళ్లి జేబులు గుల్ల చేసుకుంటున్నారని అన్నారు.

ఆ రోడ్డులో ప్రయాణం నరకమే..

ఆరేళ్ల క్రితం ప్రారంభించినా పూర్తి కాని వైనం • రహదారి కోసం మూడు గ్రామాల ప్రజల ఎదురుచూపు

ప్రజాశక్తి -కొనకనమిట్ల

మండలంలోని మునగపాడు, బసాపురం మీదుగా ముమ్మాయపాలెం వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. దీంతో ఆ దారిన రాకపోకలు సాగించాలంటే ఇబ్బంది పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మునగపాడు రోడ్డు నుంచి ముమ్మాయపాలెం ఎస్సీ కాలనీ వరకు సుమారు మూడు కిలోమీటర్ల దూరం ఉంది. మండల వ్యవస్థ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా ముంబైపాలెం నుంచి మునగపాటి వరకు రోడ్డు అభివృద్ధి జరగక నానా ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల వారు వాపోతున్నారు. వీరి ఇబ్బందులు దృష్ట్యా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు అభివృద్ధి చేసేందుకు ఉపాధి హామీ పథకం నిధులతో 2018 సంవత్సరం బసవాపురం-ముమ్మాయిపాలెం వరకు సుమారు రెండు కిలోమీటర్లు కంకర వేశారు. 2019లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మునగపాడు తారు రోడ్డు నుంచి బసవాపురం వరకు రూ.7,288.37 లక్షల నిధులు మంజూరు కాగా ఆ నిధులతో మునగపాడు నుంచి బసాపురం వరకు ఆ రెండు గ్రామాలను కలుపుతూ మూడు కిలోమీటర్ల వరకు అప్పట్లో కంకర వేశారు. ఉపాధి హామీ పథకం కింద, పంచాయతీరాజ్ శాఖ కింద కొంత నిధులను గుత్తేదారులు మార్చుకొని సొమ్ము చేసుకున్నారని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. 2019 నుంచి నేటి వరకు ఆ రోడ్డును ఎవరూ పట్టించుకోలేదన్నారు. ముమ్మాయ పాలెం, బసవాపురం గ్రామాల నుంచి మండల కేంద్రానికి రావాలంటే మూడు కిలోమీటర్లు రాళ్ల దారిలో నడిచి మునగపాడు వచ్చి అక్కడి నుంచి రెండు బస్సులు మారి మండల కేంద్రానికి రావాల్సి



ఉంది. ఆటోలు, ద్విచక్ర వాహనాల్లో రావాలంటే టైర్లు పంచరు అవుతున్నాయని వాపోతున్నారు. దీంతో వాహనదారులు ఆ దారిలో ప్రయాణం చేయాలంటే నరకమేనని, బాడుగకు కూడా ఎవరూ రావడంలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. తొలుత సిసి రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేశారు. ఇసుక, సిమెంటు ధరలు పెరిగాయనే కారణంతో పనులు నిలిపివేశారు. తర్వాత రీఎస్టిమేషన్ వేసి సిమెంట్ రోడ్డును తారు రోడ్డుగా మార్చేందుకు ప్రతిపాదనలు పంపామని అప్పట్లో అధికారులు చెప్పారని గ్రామస్తులు తెలిపారు. బసాపురం నుంచి ముమ్మాయిపాలెం వరకు కంకరవేసి గుత్తేదారు సుమారు రూ.40 లక్షలు పైగా ఉపాధి పథకం నిధులు మార్చారని గ్రామస్తులు తెలిపారు. కంకర రాళు పరిచి ఆరు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా అతీ గతీ లేదని, ఇంకెన్ని సంవత్సరాలకు ఈ రోడ్డు పూర్తవుతుందోనని బసవాపురం, ముమ్మాయిపాలెం గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు తమ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి కొన్ని సంవత్సరాలుగా పూర్తి కాని రోడ్డు సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

త్వరగా రోడ్డును పూర్తి చేయాలి: ఈశ్వరమ్మ

మునగపాడు నుంచి ముమ్మాయపాలెం ఎస్సీ కాలనీ వరకు త్వరితగతిన రోడ్డును పూర్తి చేయాలని, బసాపురం గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా గుత్తేదారులు కంకర్రాళ్లు పరిచి వదిలివేశారని, దీంతో ఆ రోడ్డులో ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతున్నామని అన్నారు. అంతేకాకుండా వృద్ధులు, గర్భిణుల బాధలు తీర్చమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో రోడ్డును అభివృద్ధి చేయాలని ఆమె తెలిపారు.

మా ఇబ్బందులను అర్థం చేసుకోండి: గురక శ్రీను

నిత్యం ఈ దారిలో రాకపోకలు సాగిస్తుంటామని, గత ఆరు సంవత్సరాలుగా అవస్థలు పడుతున్నామని, తమ బాధలను ఉన్నతాధికారులు అర్థం చేసుకోవాలని గురకా శ్రీను అన్నారు. వివిధ పనుల రీత్యా దూర ప్రాంతాలకు వెళ్లి పొద్దుపోయిన తర్వాత ఈ రోడ్డున ఆయా గ్రామాలకు రావాలంటే ఎన్నో బాధలు పడుతున్నామన్నారు. గతంలో పలుసార్లు తమ బాధలను సంబంధిత అధికారులకు విన్నవించుకున్నామని అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని గురక శ్రీను తెలిపారు.

కార్యకర్తలకు టిడిపి అండగా ఉంటుంది

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. హనుమంతునిపాడు మండలం దొడ్డిచింతల గ్రామంలో తెలుగుదేశం కార్యకర్త కొదమల బాబు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, దొడ్డిచింతల సర్పంచి సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కోటపాటి రమేష్‌రెడ్డి, కోటపాటి మనోహర్ రెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం తిరుపాల్‌రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి ఆర్‌ఎంపి, మొనపాటి నారాయణ, దొడ్డిచింతల తెలుగుదేశం కార్యకర్తలు, ఎస్సీ పాలెం నాయకులు కొదమల బాబు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను సానుభూతి తెలిపారు.


కొదమల బాబుకు నివాళి అర్పిస్తున్న నాయకులు

పెండింగ్ పనులను పరిష్కరించాలి: తహాశీల్దార్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

పెండింగ్ పనులను సత్వరమే పరిష్కరించాలని ఇన్‌ఛార్జి తహాశీల్దారు శీలం శ్రీనివాసరావు వీఆర్వోలను ఆదేశించారు. ఒంగోలు ఆర్డీవో సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారానికి తహాశీల్దారు శ్రీనివాసరావు వీఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్ పనులు, సర్టిఫికెట్స్ మంజూరు జాప్యం లేకుండా వేగవంతం చేయాలని తహాశీల్దారు శ్రీనివాసరావు వీఆర్వోలకు సూచనలు చేశారు. సమావేశంలో ఒంగోలు ఆర్డీవో కార్యాలయ ప్రతినిధి వి మనోహర్ రెడ్డి డిప్యూటీ తహాశీల్దారు షేక్ సుష్మ, కార్యాలయాల ప్రతినిధులు ఉపేంద్ర, శ్రీనివాసరావు, వీఆర్వోలు హనుమంతరావు, మరియకుమార్, వెంకట్రావు, పోలయ్య, శ్రీనివాసరావు, అనిల్, శేషారావు, మౌలాలి, సుబ్బమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


వీఆర్ఓలతో సమావేశం నిర్వహిస్తున్న తహాశీల్దార్ శ్రీనివాసరావు

బాధ్యతలు మరచి నిద్రపోతున్నారా?

రెవెన్యూ సిబ్బందిపై ఆర్‌డిఒ ఆగ్రహం

ప్రజాశక్తి-సిఎస్ పురం

ఉద్యోగ బాధ్యతలు విస్మరించి రైతుల సమస్యలు పరిష్కరించకుండా నిద్రపోతున్నారా అంటూ రెవెన్యూ సిబ్బందిపై కనిగిరి ఆర్డీవో జాన్ ఇర్విన్ మండిపడ్డారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే 167 బి జాతీయ రహదారులలో భూములు కోల్పోయిన రైతులకు ఇంతవరకు నష్టపరిహారం ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఏయే గ్రామాల్లో ఎంతమంది రైతులకు నష్టపరిహారం లభించిందో వివరించాలని విఆర్‌ఓలకు సూచించారు. చాలామంది రైతులు తమకు నష్టపరిహారం రాలేదని తమ దృష్టికి తీసుకువచ్చారని, మీరందరూ ఇక్కడ ఉద్యోగం మానేసి నిద్రపోతున్నారంటూ మండిపడ్డారు.


రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్‌డిఒ జాన్ ఇర్విన్

రైతుల సమస్యలు పరిష్కరించలేనప్పుడు ఉద్యోగాలు ఎందుకని, ఇండ్లకు వెళ్లి పనులు చేసుకోండని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీదకు మార్చడానికి తప్ప దేనికీ పనికిరారని తహశీల్దార్‌పై మండిపడ్డారు. కింది స్థాయి సిబ్బందితో పని చేయించలేనప్పుడు మీరు ఏమి బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు అని తహశీల్దార్‌ను ప్రశ్నించారు. ఇలానే కొనసాగితే అందరిపైనా వేటు తప్పదని హెచ్చరించారు. రేగులచలక పరిధిలో 120 దరఖాస్తులు పెండింగ్లో ఉంటే ఇంతవరకు ఒక్క దరఖాస్తు కూడా ఇవ్వలేదని విఆర్‌ఓపై మండిపడ్డారు. ఇలాంటి విఆర్‌ఓలు అలసత్వంగా పని చేస్తుంటే రైతుల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు. విధుల పట్ల చాలా నిర్లక్ష్యంగా ఉన్నారని ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని రెవెన్యూ సిబ్బందిని హెచ్చరించారు. నేషనల్ హైవేలో పరిధిలో పెండింగ్‌లో ఉన్న రైతుల దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ నాగుల్‌మీరా, విఆర్‌ఓలు పాల్గొన్నారు.



సాగర్ నీటితో నిండిన సంతమాగులూరు చెరువు

తాగునీటి చెరువుకు జలకళ

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక ఎన్ఎస్పి సబ్ డివిజన్ పరిధిలోని చెరువులకు జలకళ మొదలైంది. ఐదు రోజుల క్రితం అద్దంకి బ్రాంచ్ కాలువకు సాగర్ జలాలు విడుదల చేశారు. సబ్ డివిజన్ పరిధిలో 11నోటిఫైడ్ మరో 11నాన్ నోటిఫైడ్ చెరువులకు నీటి వనరుల శాఖ అధికారులు సాగర్ జలాలు సరఫరా చేస్తున్నారు. జిల్లా పరిధి మొదలయ్యే 18వ మైలు వద్ద గరిష్టంగా 1400 క్యూసెక్కులు నీరు విడుదల కావలసి ఉండగా ఆశించిన మేరకు నీటి సరఫరా జరగటం లేదు. అయినప్పటికీ ఇటీవల వారం రోజులుగా మండలంలో కురిసిన తేలిక పాటి వర్షాలు భూమిలో నీటి శాతం పెరగడం, దానికి తోడు సాగర్ జలాలు త్రాగునీటి చెరువులకు, చిన్న నీటిపారుదల చెరువులకు అధికారులు నీటిని విడుదల చేయడంతో నిన్నటి వరకు నీరు లేక ఇంకిపోయిన చెరువుల్లో జలకళ మొదలైంది. మరో పది రోజులు పాటు నిరంతరాయంగా నీటి సరఫరా కొనసాగితే చెరువులు పూర్తిస్థాయిలో నిండి త్రాగునీటి అవసరాలకు, భూగర్భ జలాలు పెరుగుదలకు ఉపయోగపడతాయని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు.



పెనుగంచిప్రోలు బయలు దేరిన టిడిపి నాయకులు

అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలి

ప్రజాశక్తి - అద్దంకి

సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి 164 అసెంబ్లీ, 21 పార్లమెంట్ స్థానాల్లో అత్యధిక మెజారిటి తో విజయం సాధించడం, అద్దంకి శాసన సభ్యులుగా గొట్టిపాటి రవికుమార్ వరుసగా 5వ సారి గెలిచి మంత్రి వర్గంలో స్థానం దక్కడంతో గొట్టిపాటి రవికుమార్‌పై అభిమానంతో తెలుగుదేశం క్లస్టర్ ఇంచార్జ్ కుందారపు రామారావు (చిన్న రాముడు) తన మిత్ర బృందంతో పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారికి మొక్కు చెల్లించుకునేందుకు శుక్రవారం బయలు దేరి వెళ్లారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన శాఖ ద్వారా రాష్ట్రంలో మరేన్నో అభివృద్ధి పనులు చేయడంతోపాటు నియోజకవర్గాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేయాలని కోరారు.

తాగునీరు పరిశీలన

ప్రజాశక్తి -కారంచేడు

మండలంలోని కుంకులమర్రు పంచాయతీలో జేజేమ్ ప్రోగ్రామ్ కింద అమలవుతున్న త్రాగు నీటిని అధికారులు శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో జేజేమ్ డిపిఎం శ్రీవిద్య, డిసి డి సుధీర్, డిసి డి రవి, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ కేశవరావు, కార్తీక్, పంచాయతీ కార్యదర్శి కె అంజయ్య పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న అధికారులు

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి - పంగులూరు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపిడిఓ మ్యాథ్యూ బాబు శుక్రవారం తెలిపారు. సమావేశానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు, సర్పంచులు, ఎంటిసిలు, జడ్పిటిసి హాజరు కావాలని కోరారు.

కార్గిల్ వీరులకు మాజీ సైనికుల నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

కార్గిల్ యుద్ధంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు మాజీ సైనికులు, సైనికోద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో పట్టణంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు నిర్వహించారు. తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో శత్రుదేశంపై వీరోచితంగా పోరాడి అసువులు బాసిన భారతీయ సైనికుల వీరోచిత పోరాటాల ఫలితమే కార్గిల్ యుద్ధ విజయం అన్నారు. జాతీయ పతాకాలతో మాజీ సైనికో ద్యోగులు జాతీయ పతాకాలతో భరత మాతకు జేజేలు పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. మాజీ సైనికోద్యోగుల సంఘం కార్యదర్శి సయ్యద్ అఖిల్, సంయుక్త కార్యదర్శి ఆసోది రామకృష్ణరెడ్డి, కోశాధికారి పువ్వాడ యల్లమంద, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు పాల్గొన్నారు.

చందోలులో కార్గిల్ వీరుడు హాజీ భాషకు నివాళి

కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన చందోలుకు చెందిన యువ అమర జవాను హాజీ భాషకు చందోలులో నివాళులర్పించారు. ఇండియన్ బ్లూమ్స్ పాఠశాల్లో అభ్యుదయ గ్రామ కమిటీ కార్యదర్శి మహమ్మద్ రియాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హాజీ భాష చిత్రపటానికి నివాళులర్పించారు.



మాజీ సైనికుల ర్యాలీ

అద్దంకి : స్థానిక రోటరీ కార్యాలయంలో కార్గిల్ రజితోత్సవ విజయ్ దివస్ సభ శుక్రవారం నిర్వహించారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అధ్యక్షత వహించిన సభలో మాజీ సైనికులను సన్మానించారు. మాజీ సైనికోద్యోగులు శేషారెడ్డి, సుబ్బారావు, శివ నాగేశ్వరావు, రత్తయ్య, రోటరీ సభ్యులు మలాది శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, డాక్టర్ దేవపాలన, చిన్ని మురళీ కృష్ణ, అద్దంకి లేవిప్రసాద్, పువ్వాడ రామ కోటేశ్వరరావు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, అళహరి హరిప్రసాద్ పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యుత్ సమస్యలపై సమీక్ష

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఎక్కువగా మంజూరు చేసినట్లు డిఈఈ సురేంద్రబాబు తెలిపారు. సంతమాగులూరు, కొమ్మాలపాడు విద్యుత్ సబ్ స్టేషన్‌లను ఆయన శుక్రవారం సందర్శించారు. సంతమాగులూరులో ఎఈ దీపక్‌రెడ్డి, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచనల మేరకు ఎక్కువగా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈపాటికే 250 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి పనులు జరుగుతున్నాయని అన్నారు. మరో 650 మంది రైతులు కొత్తగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. దరఖాస్తుదారులకు సంబంధించి త్వరితగతిన అంచనాలు సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కొమ్మాలపాడు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగు పర్చేందుకు మరో ఐదు మెగావాట్ల సామర్థ్యం కలిగిన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతుల పొలాల్లో విద్యుత్ ట్రాన్స్ పార్మర్‌లు, తీగలు చోరీలకు గురి కాకుండా నిరంతరం పర్యవేక్షణ చాలన్నారు. సిబ్బంది, అధికారులనుండి సమ్యలు ఉదురైతే 9498174291 ఫోన్ నెంబర్‌కు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.



సమీక్షలో మాట్లాడుతున్న డి ఈఈ సురేంద్రబాబు

నారుమడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - నగరం

మండలంలోని తాడివాకవారిపాలెంలో వరి నారుమళ్లను ఎఓ వి రమేష్ బాబు శుక్రవారం పరిశీలించారు. కొనుగోలు చేసిన వరి విత్తనాలకు సంబందించి బిల్లును సీజన్ అయ్యేవరకు జాగ్రత్తగా ఉంచుకోవాలని చెప్పారు. ఆథరైజ్డ్ డీలర్ దగ్గర మాత్రమే విత్తనాలు కొనాలని చెప్పారు. విత్తనాల వలన సమస్య వస్తె మనం నష్ట పరిహారం అడగడానికి అవకాశం ఉంటుంది. నారు ఒక ఆకు పూర్తిగా వచ్చిన తరువాత ఆరు తడులు ఇచ్చి పలచగా నీరు పెట్టాలని చెప్పారు. 15 రోజులు తరువాత జింక్ లోపం వుంటే 2గ్రాముల జింక్ సల్ఫేట్ లీటరు నీటితో కలిపి పిచికారి చేసుకోవాలని చెప్పారు. కౌలు రైతులు విఆర్ఓ దగ్గర కౌలు గుర్తింపు కార్డులను తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎఇఓ కె నాగ శ్రీనివాసరావు, ఈదుపల్లి విఎఎ ఎన్ కిరణ్మయి పాల్గొన్నారు.

ఆవులకు టీకాలు వేయించాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

ఆవులకు ముద్ద చర్మ వ్యాధి టీకాలు వేయించాలని జెడిఎ మద్దు హనుమంతరావు అన్నారు. స్థానిక పశు వైద్య శాలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. మినీ గోకులాల (పశువుల షెడ్)పై రైతులకు అవగాహన కలిగించాలని సూచించారు. మండలంలోని సమ్మెటవారిపాలెంలో తెల్ల పశువుల్లో వచ్చు ముద్ద చర్మ వ్యాధి టీకాలు వేశారు. ముద్ద చర్మ వ్యాధి ఆవులు, ఎద్దుల్లో వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ టి శంకరరావు, పశు వైద్యాధికారిని మేఖతోటి రేచల్‌దివ్య పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతునన న్యాయవాది శ్రీనివాస్

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు స్థానిక ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మాదక ద్రవ్యాల అక్రమ వినియోగంకు సంబంధించిన చట్టాలు, ర్యాగింగ్ సంబంధిత చట్టాలు, హెల్మెట్ ధరించవలసిన ఆవశ్యకత, మార్గదర్శకాలు, సైబర్ క్రైమ్స్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రత్తయ్య, ప్రిన్సిపాల్ పెదరత్తయ్య, న్యాయవాదులు టి మార్త శ్రీనివాస్, షేక్ మహ్మద్ రఫీ, ఎం ప్రకాష్, సిహెచ్ గృహలక్ష్మి పాల్గొన్నారు.

బాపట్ల : అంగన్‌వాడీలు మహిళా హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బాలల సంరక్షణ అధికారి పురుషోత్తం అన్నారు. పట్టణంలోసిడిపిఓ కార్యాలయంలో మిషన్ శక్తి ప్రాజెక్టులో భాగంగా మహిళా చట్టాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఇంచార్జ సిడిపిఓ లక్ష్మీపార్వతి మాట్లాడుతూ వంద రోజులపాటు నిర్వహించే మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయా గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ విభాగం అధికారి కృష్ణ, సూపర్వైజర్ జ్యోతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

గ్రామ సభలు జరిగేటప్పుడు గ్రామంలోని పలు సమస్యలపై గ్రామస్తులకు ఉన్న అనుమానాలకు సమాధానాలు చెప్పటానికి అధికారులు అందుబాటులో లేక పోవటం దురదృష్టకరమని నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అన్నారు. మండలంలోని నల్లమోతువారిపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. జలజీవన్ మిషన్, ఓడిఎఫ్ (బాత్ రూంలు)పై గ్రామ సభలో గ్రామ ప్రయోజనాల దృష్ట్యా అడిగిన ప్రశ్నలకు పంచాయతీ కార్యదర్శి పి వేంకటేశ్వరరావు, ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు ఏకీభవించి గ్రామాభివృద్ధిలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. సభలో టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు, మాడా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఇఓ సుధాకర్

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి - అద్దంకి

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) ప్రవేశపెట్టి 4వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 'శిక్షా సప్తాహ్' కార్యక్రమం 5వ రోజు శుక్రవారం నిర్వహించారు. ఎంఇఓ బి సుధాకర్, సిఆర్‌పిలు పి రామకృష్ణ, గురవయ్యతో కలిసి నాగులపాడు పాఠశాలను సందర్శించారు. అనంతరం పాఠశాల్లో జరుగుతున్న మద్యాన్న భోజనం పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం కోటేశ్వరరావు పాల్గొన్నారు.



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న వేజెండ్ల శ్రీనివాసరావు

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో వివేకానంద కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్లో గర్భిణీలు, బాలింతలకు శుక్రవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ కార్యదర్శి, బాపట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో 30 మందికి పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు కోళ్లపూడి ఉపేంద్ర గుప్తా, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిట్టా శ్రీనివాసరావు, వ్యవసాయ విశ్వ విద్యాలయం విశ్రాంత హెడ్ జాగర్లమూడి లక్ష్మీ, డాక్టర్ త్రివేణి, ఈ హరిబాబు, ఎస్ రమేష్ బాబు, కొల్లా శ్రీనివాసరావు, ప్రొఫెసర్ వీరరాఘవయ్య, కొత్త ఆంజనేయ వరప్రసాద్, షేక్ మస్తాన్, బొట్టు కృష్ణ పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

అధికారులపై సబ్ కలెక్టర్ మండిపాటు

ప్రజాశక్తి-తర్లుపాడు

ప్రజాశక్తి కథనానికి స్పందన

గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఇటీవల 'పారిశుధ్యం అధ్వానం', 'నిరుప యోగంగా సచివాలయ భవనం', 'అధ్వానంగా శ్మశాన వాటికలు', 'అడవిని తలపిస్తున్న పశు వైద్యశాల' అనే శీర్షికలతో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ కథనాలకు స్పందించిన సబ్ కలెక్టర్ రాహుల్ తర్లుపాడులో పారిశుధ్యాన్ని శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో కలిసి శ్మశానవాటిక, మురుగుకాలువలు, చెత్తకుప్పలను పరిశీలించారు. పారిశుధ్యం అధ్వానంగా ఉండటంతో ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదంటూ పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు, ఇతర అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి, తహశీల్దారు అబ్దుల్ హమీద్, ఎంపిడిఒ చంద్రశేఖర్, ఇఒఆర్‌డి బాలకృష్ణ, వార్డెన్ వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేన్సర్ రోగికి రెడ్‌క్రాస్ సాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



చెక్కు అందజేస్తున్న కలెక్టర్

కేన్సర్ రోగికి ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ఆర్థిక సాయం చేశారు. ఈ ఆర్థిక సాయం చెక్కును కలెక్టర్ తమీమ్‌అన్సారియా బాధితులకు అందజేశారు. ఒంగోలు మండలం, గుండ మాల గ్రామానికి చెందిన సింగోతు కోటేశ్వరరావు గత రెండు సంవత్సరాలుగా కేన్సర్ వ్యాధితో బాధపడున్నారు. వ్యాధి నాల్గో స్టేజికి చేరింది. గుంటూరులో రేడియేషన్ చికిత్స చేసినా ఫలితం రాలేదు. హైదరాబాద్ లోని పునర్జన్ ఆయుర్వేద ఆస్పత్రిలో గత రెండు నెలలుగా మందులు వాడటంతో కొంత ఉపశమనం కలిగింది. నెలకు ఇరవై వేల రూపాయలు అవసరం కావటం, రోజు కూలీ పనికి వెళ్లే భార్య సంపాదనతో జీవించే తనకు గత్యంతరం లేక గత సోమవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి తన గోడును చెప్పుకొన్నారు. తక్షణం స్పందించిన కలెక్టర్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి.ప్రకాష్‌బాబును కేన్సర్ రోగికి సహాయం అందించాలని కోరారు. దీంతో 45 రోజులకు సరిపడా మందులకు రూ.20 వేల రూపాయల చెక్కును రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షురాలు, కలెక్టర్ తమీమ్ అన్సారియా రోగి భార్యకు శుక్రవారం ప్రకాశం భవనంలో చెక్కును అందజేశారు. తక్షణం స్పందించిన రెడ్‌క్రాస్ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ పి.ప్రకాష్‌బాబు, ఏవో సుధాకర్‌రావు, అడ్మిన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ శాఖలో

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బాపట్ల



మాట్లాడుతున్న మజుందర్

వ్యవసాయ శాఖ రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయం నేచురల్ ఫార్మింగ్‌లో పనిచేస్తున్న ఐసిఆర్ ఎల్‌వన్‌ఎల్‌టు మాస్టర్ ట్రైనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రకతి వ్యవసాయ శాఖ గౌరవాధ్యక్షులు సిహెచ్.మజుందార్ కోరారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రకతి వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల జిల్లా సమావేశం జరిగింది. సమావేశానికి కె.బాలాజీ అధ్యక్షత వహించారు. మజుందార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. ఆ విభాగంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రముఖపాత్ర వహిస్తున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ నెల 29న గుంటూరులో జరుగనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు ఏ.ప్రసాద్, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ శాఖ నూతన కార్యవర్గం..

ప్రకృతి వ్యవసాయ శాఖ జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. గౌరవాధ్యక్షులుగా సిహెచ్.మజుందార్, అధ్యక్షులుగా ఎన్.సుధాదేవి, ఉపాధ్యక్షులు గాడి నాగరాజు, కె.ఆదిలక్ష్మి, ఎస్.శివనాగేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శిగా వి.వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా జి.జ్యోతి, ఎం.వజ్రమ్మ, సిహెచ్ లక్ష్మీనారాయణ, కోశాధికారిగా సిహెచ్ సిమోన్ ఎంపికయ్యారు.



కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న ఎస్‌పి

కలెక్టర్‌ను కలిసిన ఎస్‌పి దామోదర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను ఎస్‌పి ఏఆర్ దామోదర్ మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలసిన ఎస్‌పి మొక్కను అందజేశారు. జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన ఏఆర్ దామోదర్‌కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో శాంతిభద్రతలు, పోలీస్ శాఖ, పరిపాలక అధికార యంత్రాంగం మధ్య సమన్వయం, జిల్లాకు సంబంధించి పలు అంశాలపై కలెక్టర్. జిల్లా ఎస్‌పి చర్చించుకున్నారు.

జిల్లా జడ్జిని కలిసిన ఎస్‌పి

జిల్లా జడ్జి ఏ.భారతిని ఎస్‌పి ఏఆర్ దామోదర్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కోర్టు కార్యాలయంలో జిల్లా జడ్జిని కలిసిన ఎస్‌పి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయశాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో పనిచేసి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కషి చేయడంపై ఇద్దరూ చర్చించారు.

తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్న వారిపై చర్యలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో 2020 ల్యాబ్ టెక్నీషియన్ నోటిఫికేషన్‌లలో తప్పుడు ధృవపత్రాలు పెట్టి ఉద్యోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మాత్యులు సత్యకుమార్ తెలిపారు. శుక్రవారం మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో సచివాలయంలో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్‌మాదిగ మాట్లాడుతూ 2020 నోటిఫికేషన్‌లో 30 మందిలో 22 మంది తప్పుడు సర్టిఫికెట్లు పెట్టి ఉద్యోగం చేస్తున్నారని, వారిపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖకు అధికారులకు ఆధారాలతో సహా ఇచ్చినా చర్యలు తీసుకోలేదన్నారు. ఇందులో వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రమేయం ఉందని మంత్రికి వివరించారు. 22 మందిలో కేవలం ఒకరిని మాత్రమే టెర్మినేట్ చేశారని, మిగతా వారిపై నేటి వరకూ చర్యలు తీసుకోలేదని మంత్రితో తెలిప్పారు. స్పందించిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి పది రోజుల్లో వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పంచాయతీలో ఆరోపణలపై పునర్విచారణ జరపాలి

కలెక్టర్‌ను కోరిన సర్పంచుల సంఘం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శింగరాయకొండ గ్రామ పంచాయతీలో జరిగిన పరిపాలన, ఆర్థిక ఆరోపణలపై గత విచారణ విధానంలోని లోపాలు, చట్ట ఉల్లంఘన చేసిన విచారణాధికారి వంటి అంశాలపై నేటివరకు పరిపాలనపై వాస్తవాలపై పునర్విచారణకు డిపిఒను ఆదేశించాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి తెలిపారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నిజాలు తేల్చేందుకు తక్షణమే సర్పంచ్, ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రస్తుత, పూర్వపు కార్యదర్శి, జూనియర్ అసిస్టెంట్‌లకు నోటీసులు ఇచ్చి అర్హత కలిగిన ఇతర శాఖల అధికారితో సమగ్ర పునర్విచారణకు ఆదేశాలు ఇవ్వవలసినదిగా కోరామన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుంటూనే

తీర ప్రాంతాల అభివృద్ధి..

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సిఆర్‌జెడ్ కింద తీరప్రాంతాలు, దాని ప్రాదేశిక నీటి పరిమితి ప్రాంతాల అభివద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ జె.వెంకటమురళి చెప్పారు. సి ఆర్ జెడ్ (కోస్టల్ రెగ్యులేషన్ జోన్) 2019 నోటిఫికేషన్ అమలు కోసం ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. పర్యావరణాన్ని సులక్షణంగా కాపాడుకుంటూనే తీర ప్రాంతాలు అభివద్ధి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన మడ అడవులు, వాగులు, ఇసుకదిన్నెలు మత్స్యకారులకు జీవనోపాధి కల్పిస్తూ, వారి సంరక్షణకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. మత్స్యకారులు తరతరాలుగా సముద్రంలోని మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్నారని వివరించారు.సముద్ర తీర ప్రాంతం బాపట్ల జిల్లాలో 74 కిలోమీటర్ల దూరంలో విస్తరించి ఉందని కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. 492 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ ఏర్పాటు కానుందన్నారు. తద్వారా జిల్లా ప్రజలకు కలిగే ప్రయోజనం, చేపట్టే అభివద్ధి అంశాలపై చర్చించారు. పర్యాటక రంగంగా ఈ ప్రాంతం మరింత అభివద్ధి చెందుతుందని తెలిపారు. పర్యాటకులు, సందర్శకులు విరివిగా రావడానికి సిఆర్‌జెడ్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పర్యాటకులు బీచ్‌కి వచ్చిన సమయంలో సముద్రంలో మునిగే వారికి సౌకర్యం, తదుపరి స్నానాలు చేయడం, దుస్తులు మార్చుకోవడానికి, సేద, విశ్రాంతి పొందడానికి విశ్రాంతి గదులు, రిసార్ట్‌లు వస్తాయన్నారు. పలు రకాలుగా అభివద్ధి కార్యక్రమాలు జోన్ పరిధిలోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ రాఘవరెడ్డి, ఎన్‌సి ఎస్‌సి ఎంఈఇ శాస్త్రవేత్తలు కె.సౌందర్ రాజన్, ఆర్.సమనిధి, ఏపీ సి జెడ్ ఎంఎ ఈ మీరా, షేక్ సుభాని పాల్గొన్నారు.

మార్కాపురం మెడికల్ కాలేజీని

సెంట్రల్ స్కీంలో చేర్చాలి

పార్లమెంట్‌లో చర్చించిన మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుతున్న మాగుంట

మార్కాపురం వైద్య కళాశాలను కేంద్ర ప్రభుత్వ పథకంలో చేర్చాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. శుక్రవారం పార్లమెంట్ సమావేశాలలో ఒంగోలు ఎంపీ మాగుంట మాట్లాడుతూ వైద్యం, మౌలిక సదుపాయాలు సమాజ ఎదుగుదలకు వెన్నెముకని, కొత్త వైద్యశాలలు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అవసరమన్నారు. 2023 ఆగస్టు 16న నేషనల్ మెడికల్ కమిషన్ 10 లక్షల జనాభాకు 100 మెడికల్ సీట్ల పరిమితి విధించిందని, దీంతో 13 రాష్ట్రాలు కొత్త వైద్య కళాశాలలు, అదనపు సీట్లు పొందటానికి అవకాశం కోల్పోతాయన్నారు. దక్షిణ భారతదేశంలో ఆంధ్ర, తమిళనాడు, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలు నష్టపోతాయన్నారు. ఎన్‌ఎంసి విధించిన పరిమితిని సరిచేయాలని కోరారు. గత రాష్ట్ర ప్రభుత్వ కాలంలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారని, వాటిలో సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీంలో మూడు కళాశాలలు మాత్రమే తీసుకున్నారన్నారు. ఒంగోలు పార్లమెంటు పరిధిలోని మార్కాపురంలో వైద్య కళాశాల నిర్మాణంలో వుందని, 2024-25 కేంద్ర బడ్జెట్‌లో ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించిన దష్ట్యా ఈ కళాశాలను సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీంలోకి తీసుకురావాలని కోరారు. కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సమాధానమిస్తూ దేశంలో 2014లో 387 వైద్య కళాశాలలో 51,348 సీట్లు ఉండగా, ప్రస్తుతం దేశంలో 731 వైద్య కళాశాలలో 1,12,112 సీట్లు ఉన్నాయన్నారు. పిజి సీట్లకు సంబంధించి 2014లో 31,185 సీట్లు ఉండగా, ప్రస్తుతం 72,627 సీట్లు ఉన్నాయన్నారు. నాణ్యమైన వైద్య విద్యను అందించడంతో ప్రపంచదేశాలలో దేశ వైద్యులు పేరుగాంచడం గర్వకారణమన్నారు. ఎన్‌ఎంసి విధించిన పరిమితిపై సంబంధిత రాష్ట్రాలతో మాట్లాడి తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఆలిండియా మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)ను ప్రారంభించబోవుచున్నామని కేంద్ర మంత్రి తెలిపారు.

క్షేత్రస్థాయిలో ప్రజాసమస్యలు పరిష్కరించండి

- అభివృద్ధి కార్యక్రమాలు అందేలా మరింత దృష్టి
- అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

క్షేత్ర స్థాయిలోనే ప్రజా సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సేవలు, అభివద్ధి కార్యక్రమాలు లబ్ధిదారులకు అందేలా మరింత దృష్టి పెట్టాలని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె ప్రకాశం భవనంలోని తన ఛాంబర్‌లో జిల్లాపరిషత్, గ్రామ, వార్డు సచివాలయాలు, ప్రణాళిక, ఉపాధి కల్పన, నైపుణ్యాభివద్ధి శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా అమలుజేస్తున్న పథకాలు, పౌర సేవల పురోగతిపై ఆమె ఆరా తీశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఇస్తున్న నైపుణ్యాభివద్ధి శిక్షణా కార్యక్రమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలు తెలియజేయడంతో పాటు వాటి పొందేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వడంలో ఉపాధికల్పన, నైపుణ్యాభివద్ధి శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాలపై జిల్లా పరిషత్ అధికారులు మరింత దష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జడ్పీ సిఈఒ కె.మాధురి, డిప్యూటీ సిఇఒ హనుమంతరావు, డిపిఒ, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, మార్కాపురం డిఎల్‌డిఒ సాయికుమార్, జిల్లా ఉపాధి కల్పనా అధికారి భరద్వాజ్, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి రవితేజ, సిపిఒ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.